01ATP23_01ATP23.qxd 23-11-2022 PM 11:00 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 24 నవంబర్ 2022 పేజీలు : 04

# కల్లున్న కబోదులు చంద్రబాబు, రామకృష్ణ, సోమువీర్రాజు.. !

- గుడ్ విల్ ఇవ్వనికారణంగా జాకీ కంపెనీ సేలం తరలివెళ్లినట్లు 2018 డిసెంబర్ 26న పత్రికలో కథనం వచ్చింది..!
- నీ కమ్యునిజాన్ని పక్కన పెట్టేసి మరో ఇజానికి వెళ్లిపోయావు రామకృష్ణ..?
- పేజ్ ఇండస్ట్రీస్.. లూటీ ఇండస్ట్రీస్..!
- రాప్తాడులో మీరు గెలవాలంటే నన్నైనా చంపాలి లేదంటే నా క్యారెక్టర్ నైనా చంపాలి..!
- అందులో భాగంగానే నా క్యారెక్టర్‌ను దెబ్బతీయాలని చూస్తున్నారు..!
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి..!



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

కల్లున్న కబోదులైన చంద్రబాబు, రామకృష్ణ, సోము వీర్రాజుకు వాస్తవాలు మాట్లాడితే రుచించడం లేదు. వాస్తవం ఏదో వారికి తెలుసు. అయినా దొంగే.. దొంగ దొంగ అని అరిచినట్లు చంద్రబాబు ట్వీట్లు చేస్తున్నారు. అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండి పడ్డారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం ఆలమూరు లే ఔట్ పెద్ద తోపుదుర్తి సహకార పాల డెయిరీ నిర్మాణం చోట విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాప్తాడులో ఏర్పాటు కానున్న జాకీ కంపెనీ గుడ్‌విల్ ఇవ్వని కారణంగా తమిళనాడు రాష్ట్రం సేలం తరలిపోయిందని 2018 డిసెంబర్ 26న ఒక దిన పత్రిక వార్త కథనం రాసింది. కనీసం పునాదిరాళ్లు కూడా నోచుకోని ఒక కాగితం కంపెనీకి ఆ రోజుకు వంద కోట్లు విలువైన భూములు కేటాయించి గొప్పగా ప్రచారం కల్పించారు. నిర్మాణ ప్రక్రియ జరగకుండానే అది వెళ్లిపోతే.. ఆ రోజు గాడిద పళ్లు తోముతున్నావా

మిగతా 4లో..

# బాబా ఓ శాంతి దూత....లక్షలాది మంది ప్రాణదాత... అవతారపురుషుడు

- ప్రభుత్వాలు చేయలేనటువంటి పనిని సత్యసాయి చేసి చూపించారు - 150 దేశాలలో సత్యసాయి సేవా సంస్థల సేవలు అమోఘం - శతజయంతి ఉత్సవాలు యేడాది పాటు ఘనంగా సాగాలి
- కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల హృదయాలలో కొలువైన సత్యసాయి బాబా ఓ శాంతి దూత, లక్షలాది మంది ప్రాణదాత... అవతార పురుషుడని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ హాలు సభామందిరంలో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఓ వ్యక్తి సకల జనుల చేత మతాలకు, కులాలకు అతీతంగా పూజించబడడం, ఆరాధించబడడం, ప్రేమించబడడం సామాన్యమైన విషయం కాదని, దైవాత్ములకే అది సాధ్యమని అలాంటి కోవకు చెందిన వారే శ్రీసత్యసాయి బాబా అన్నారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ 150 దేశాలలో తమ సేవా సంస్థల ద్వారా పలు సేవా కార్య క్రమాలు చేపడుతుండడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వాలు చేయలేనటువంటి ఎన్నో పనులను భగవాన్ సత్యసాయి బాబా చేసి చూపించారని, ఉచిత వైద్యం, విద్య, త్రాగునీరు ను అందించి ఆదర్శప్రాయునిగా నిలిచారన్నారు. బాబా ఓ తత్వవేత్త, శాస్త్రవేత్త, మార్గదర్శకుడని, శాస్త్రజ్ఞులు కూడా చేయలేనటువంటి ఎవరికీ అంతుచిక్కనటువంటి అనేక అంశాలకు మార్గనిర్దేశం చేసి దేశానికి, దేశ, పేద ప్రజలకు అందించినటువంటి ఓ గొప్ప మానవరూపం దాల్చిన భగవంతునిగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలితీర్చిన అన్నదాత, దాహార్తితో తహతహలాడే సందర్భం లో గ్రామీణ ప్రాంత వాసులకు దాహార్తిని తీర్చిన అపరభగీరథుడు సత్యసాయి అన్నారు. బాబా అంటే ఓ సదేశం, ఓ ఆధ్యాత్మిక గని, ఓ వెలుగు, ఓ విశ్వాసం, ఓ నమ్మకం, ఓ స్నేహితుడు, ఓ ధైర్యం, మనందరి గురువు, భక్తిభావం, అందరి కష్టాలు, బాధలలో పాలు పంచుకునే దైవస్వరూపుడన్నారు. 2004లో హైదరాబాద్ నుండి తాను మొట్టమొదట ఎమ్మెల్యేగా బాబా ఆశీస్సులతో గెలుపొందిన తరుణంలో వేలాది మంది చిన్న పిల్లలు గుండె సంబంధిత వ్యాధులతో ఆఖరి శ్వాసతో ఉన్న సమయంలో నిరుపేదలకు ఉచితంగా ఈ దేశంలో గుండె ఆపరేషన్లు చేసే వైద్య శాలలు ఏవైనా ఉన్నాయంటే బాబా జన్మస్థలమైన పుట్టపర్తి అని చెప్పేవారమన్నారు. ఎల్.కె.అధ్వానితో కలసి పుట్టపర్తికి వచ్చిన సందర్భంలో అద్వాని తనకు చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, 1975లో ఎమర్జెన్సీ సమయంలో అద్వాణిని బెంగుళూరు జైలులో ఉంచగా, ఆయన సతీమణి కమల అద్వాణి తమ సన్నిహితుల సూచన మేరకు ప్రశాంతి నిలయంకు రాగా, భక్తుల మధ్యలో ఉన్న ఆమెను చూస్తూ మీ భర్త జైలు నుండి నెలలో విడుదల అవుతారని చెప్పిన మేరకే అద్వాణి జైలు నుండి బయటకు వచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంలో గుర్తు చేశారు. బాబా సూచించిన 5 డిలను ఆచరిస్తే వ్యక్తులు, వ్యవస్థలు ఎంత ఉన్నత స్థాయికి అయిన చేరవచ్చున్న బాబా సూక్తిని

మిగతా 4లో..

## అంగరంగ వైభవం

# శ్రీ సత్యసాయి జయంతి ఉత్సవం

- శతజయంతి ఉత్సవాలకు అంకురార్పణ - రోజూ 10 లక్షల మందికి అన్నదాన కార్యక్రమం
- కోటి మొక్కలతో గోగ్రీన్ ప్రారంభం - ప్రేమ, సేవకు ప్రతిరూపం సత్యసాయి







**పుట్టపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త**

మానసీయ మహనీయుడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తజన సుందరమైన ప్రశాంతి నిలయం సాయినామస్మరణతో మారుమ్రోగింది. వి లవ్ సాయయి.. హ్యాపీ బర్త్‌డే టు సాయి అంటూ జయంతి శుభాకాంక్షలు గణగణ ధ్వనుల మధ్య మిన్నంటాయి. ఇహలోక స్వర్గంలా ధగధగ లాడే కాంతులీనుతూ సాయికుల్వంత్ సభా మందిరం దివ్య వెలుగులు విరజిమ్మింది. అవతార పురుషుడు భగవాన్ శ్రీ సత్యసాయి మహాసమాధి అలంకార శోభితమై భక్త కోటికి దివ్య దర్శనం ఇచ్చింది. శాంతి, ప్రేమ, సేవ సత్యసాయి సందేశాన్ని విశ్వమానవాళికి జయంతి ఉత్సవం మరొక మారు గుర్తు చేసింది. ప్రతి ప్రతి రోజూ ప్రపంచ వ్యాప్తంగా ఉండే సత్యసాయి సేవా సంస్థ ద్వారా నేటి నుండి రోజూ 10 లక్షల మందికి అన్నదాన, నారాయణ సేవ కార్యక్రమాలకు నాందిపలికారు. సత్యసాయి సేవా సంస్థలు, సేవా సభ్యులు వారి వారి ప్రదేశాలలో ప్రతి నిత్యం 10 లక్షల మందికి తగ్గకుండా ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండే వెల్లడించారు. ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా సత్యసాయి బాబా చూపిన మార్గంలో గోగ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటిమొక్కల పెంపకమే లక్ష్యంగా మూడేళ్ళపాటు సేవా సంస్థల ద్వారా ఈ కార్యక్రమానికి నడుంబిగించామన్నారు. ఇందులో భాగంగా దేశ విదేశీ ప్రతినిధులకు ప్రారంభ సూచికగా, మొక్కలను అందజేశారు. శ్రీ సత్యసాయి వార్షిక బడ్జెట్ నివేదికను విడుదల చేశారు. ఆదాయ ఖర్చులు, సేవలు, యొక్క వివరాలను వెల్లడిస్తూ నివేదిక ప్రతిని విడుదలచేశారు. 2025లో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, శతజయంతి ఉత్సవాలు తలమానికంగా భావించి యేడాదిపాటు జరిగేలా చూద్దామని పిలుపునిచ్చారు. శాంతి, ప్రేమ, సేవ అనే మార్గాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ఆచరించిన మహనీయుడు బాబా అన్నారు. శ్రీ సత్యసాయి బాబా దివ్యవైభవాన్ని చాటిచెబుతూ 97వ జయంతి ఉత్సవాలను సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్‌లను కట్ చేసి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఛాన్స్‌లర్ చక్రవర్తి, ట్రస్ట్ సభ్యులు నాగనంద, డాక్టర్ మోహన్, హిందూపురం పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, వేలాది మంది విదేశీ భక్తులు, సత్యసాయి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో పారిశ్రామికాభివృద్ధికి ముందడుగు

- పారిశ్రామికవేత్త బెస్తరపల్లి కృష్ణమూర్తి - డిసెంబర్-6న కెనడా,కొరియా దేశాల ప్రతినిధులు భూమి పరిశీలనకు రాక
- వ్యవసాయం,మెడికల్-ఎలెక్ట్రికల్ వాహనాల తయారీకి ప్రాధాన్యం - జనవరిలో ఇచ్చిన మాటను నెరవేర్చేందుకు శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి కృష్ణమూర్తి

**కళ్యాణదుర్గం-ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం ప్రాంతాని ౧ పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కెనడా-కొరియా దేశాల పారిశ్రామిక వేత్తలతో పోస్‌పోల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ సహకారంతో చర్చలు జరిపామని, డిసెంబర్-6వ తేదిన అయా కంపనీల ప్రతినిదులు కళ్యాణదుర్గం ప్రాంతంలోని నూతిమడుగు, తిమ్మసముద్రం, గోళ్ల,బోరంపల్లి తదితర గ్రామాల పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ పరిశీలన, ఇతర వనరుల అధ్యయనం కోసం రానున్నారని శ్రీనిధి రెన్యోబుల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.కె.కృష్ణమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ అక్కమ్మదేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ శ్రీ అక్కమ్మ దేవతల అశీర్వాదంతో జనవరి కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా కళ్యాణదుర్గంలో వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలను అహ్వానించి అభివృద్ధి చేయాలని సంకల్పించామని, ఇందులో భాగంగానే కెనడా-కొరియా దేశస్థుల పారిశ్రామికవేత్తలతో ప్రాథమిక చర్చలు జరిపామని, పాస్‌పోల్ ప్రైవేటు లిమిటెడ్, సెవెన్ సిస్టర్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేటు లిమిటెడ్‌ల సహకారంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా కళ్యాణదుర్గం ప్రాంతంలో అధికంగా పండుతున్న టమోట, బొప్పాయి, దానిమ్మ లాంటి పంటలకు ప్రాసెసింగ్ యూనిట్లు,ఇతర పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేదాకా నిలువ చేసుకునేందుకు కోల్డ్‌స్టోరేజ్, వ్యవసాయ అనుభంద పరిశ్రమలు, మెడికల్ ఎక్విప్‌మెంట్ తయారీ, విద్యుత్ వాహనాల తయారీ పరిశ్రమల కోసం స్థలపరిశీలన చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గతంలో రఘువీరారెడ్డి తిమ్మసముద్రం పెన్నానదీ తీర ప్రాంతంలో సేకరించిన 1100 ఎకరాల భూమిని కూడా పరిశీలిస్తున ్నట్లు తెలిపారు. సుమారు 2వేల ఎకరాల స్థలసేకరణ ,ఇతర సౌకర్యాల పరిశీలన అనంతరం ప్రభుత్వం అనుమతులు తీసుకునేందుకు కూడా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళ్యాణదుర్గం ప్రాంత వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నదే తన అభిమతమని తెలిపారు. పరిశ్రమలు వస్తే వేలాదిమంది యువతీ, యువకులను ఉపాధి, ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు.ఇప్పటికే కళ్యాణదుర్గం ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలను అందుకున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవా కార్యక్రమాలతో పాటు, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో గోళ్ల సర్పంచు కవితా బొజ్జన్న, రాఘవేంద్ర, రాజు, వీరేష్, తిమ్మరాజు, యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంకర టింకర్లు ఉన్నవి రోడ్లు కాదు.. టీడీపీ నేతల ఆలోచనలు

- నగరంలో రోడ్ల అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, నవంబర్ 23 ప్రభాతవార్త**

నగరంలో జరుగుతున్న నాలుగు లైన్లరోడ్డు పనులలో ఎక్కడా వంకర టింకరగా రోడ్డు పనులు జరగడం లేదని వంకర టింకర ఉన్నది టీడీపీ నేతల ఆలోచనలు మాత్రమేనని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఘాటుగా విమర్శించారు. నగరంలోని 10, 12వ డివిజన్ల పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక కార్పోరేటర్లు లక్ష్మిదేవి, బాబాఫక్రుద్దీన్‌లతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మూడేళ్ల పాలనలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పెద్దఎత్తున రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. పాములాయి వద్ద నుంచి పాతూరు కనకదాసు విగ్రహం వరకు వైసీపీ అధికారంలోకి రాగానే గుత్తి రోడ్డును నాలుగు వరుసల రహదారిగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. అదే విధంగా టీడీపీ హయాంలో కేవలం ఎన్టీఆర్ మార్గ్ అని పేరు పెట్టి పనులు ప్రారంభించారు తప్పా పనులు పూర్తి చేయలేక పోయారన్నారు. అయితే మూడేళ్ల వైసీపీ పాలనలో ఎన్టీఆర్ మార్గ్ పనులను పూర్తి చేసి అభివృద్ధి పట్ల తమకున్న చిత్తశుద్ధిని చేతల్లో చేసి చూపించామన్నారు. అదే విధంగా నగరం మీదుగా పంగల్‌రోడ్డు నుంచి బళ్లారి బైపాస్ వరకు జరుగుతున్న నాలుగు వరుసల బైపాస్‌రోడ్డు పనులను జనవరిలో పనులు ప్రారంభించి ఇప్పటికే దాదాపుగా రోడ్డు పనులను పూర్తి చేసి పిటిసి ఫ్లైఓవర్ పనులను కూడా ఒకవైపు వచ్చేజనవరి నాటికి పూర్తి చేసే విధంగా వేగవంతంగా పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో ఉన్న రోడ్డునే తాము అభివృద్ధి చేస్తున్నాము తప్పా, ఎక్కడా కొత్త రోడ్డు వేయడం లేదన్నారు. అయితే నగరం మీదుగా నాలుగు లైన్లరోడ్డు పూర్తి అయితే రాజకీయంగా మనుగడ ఉండదన్న దాంతో మరో ఏడాదిలో ఎన్నికలురానున్న తరుణంలోరోడ్డు పనులు పూర్తవుతున్న నేపథ్యంలోరోడ్డు వంకర టింకరగా ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. నిబంధనల మేరకు పనులు జరుగుతున్నాయి తప్పా ఎక్కడా రాజకీయ ప్రమేయం లేదన్నారు. వారు చేయలేని అభివృద్ధిని మేము చేస్తున్నాము కాబట్టే అభివృద్ధిని అడ్డుకోవాలన్న కుట్రతోనే రోడ్డు పనులపై విమర్శలు చేస్తూ కుట్రలకు పల్పాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నగరంలో ప్రజా మద్దతుతో అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ ఫయాజ్, మాజీ మేయర్ రాగే పరుశురామ్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో పరస్పర దాడులు



బాధితున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ఘటనానంతరం ఘటనా స్థలానికి చేరుకున్న జేసీ

- తీవ్రంగా గాయపడిన వైకాపా నేత
- ఉనికి కోసమే జేసీపీఆర్ ప్రాకులాట అంటున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

వివరాలు 4లో..

# నిబంధనల మేరకే.. 4 లైన్ రోడ్డు పనులు



- రోడ్డు నిర్మాణంలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేదు
- సుభాష్‌రోడ్డుపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు
- జాతీయ రహదారుల ఎస్‌ఈ మధుసూధన్‌రావు

**అనంతపురం సిటీ, నవంబర్ 23 ప్రభాతవార్త**

అనంతపురం నగరం మీదుగా బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు జరుగుతున్న 4లైన్ రోడ్డునిర్మాణం పనులు నిబంధనల మేరకే చేపట్టడం జరుగుతోందని జాతీయ రహదారుల ఎస్‌ఈ మధుసూధన్‌రావు స్పష్టంచేశారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాల మేరకు.. నగరం మీదుగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు రాష్ట్ర ఆర్‌అండ్‌బికి సంబంధించినవి కాదని, జాతీయ రహదారుల విభాగం పరిధిలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. నిర్మాణపు పనులను కూడా జాతీయ రహదారుల అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్నాయన్నారు. ఇందులో స్థానిక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఎంత మాత్రం లేదనిపూర్తి నిబంధనల మేరకు రోడ్డు వెడల్పు పనులుచేపట్టడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా రోడ్డు వెడల్పు పనుల్లో ఒకవైపు తక్కువగాను, మరోవైపు వెడల్పు గాను జరుగుతున్నాయని చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. రహదారిలో ఇరువైపులా డ్రైనేజీ, నడక ప్లాట్ నిర్మాణానికి అవసరమైన భూమి ఉన్న చోట మాత్రమే నిర్మాణాలు చేపట్టామని భూమి సేకరణ చేయాల్సి ప్రాంతాల్లో పనులు ఇంకా చేపట్ట లేదని భూ సేకరణ తర్వాతనే ఆయా ప్రాంతాల్లో పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించిన తర్వాత మాత్రమే పెండింగ్ ఉన్న ప్రాంతాల్లో పనులు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఎవరి గురించో ఎవరో చెప్పిన విధంగా రహదారి మలుపులు తిప్పారని వాస్తవం కాదని పేర్కొన్నారు. బళ్లారి బైపాస్‌లో వంతెన సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ రెసిడెన్సి వద్ద రోడ్డు మలుపు తిరిగిందని, చేస్తున్న ఆరోపణ ల్లో వాస్తవం లేదని అక్కడ రోడ్డు ఒకే విధంగానే ఉందని గమనించాలన్నారు. అదే విధంగా సప్తగిరి సర్కిల్ సమీపంలో కొత్తగా కూడలి ఏర్పాటు చేసినది అదికూడలి కాదని వాహనాలు యూ టర్న్ చేసుకునేందుకు ఏర్పాటు చేసిందన్నారు. యూ టర్న్ చేసిన వాహనాలకు సబ్‌ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని రోడ్డు పనులన్నీ పూర్తి అయితే యూ టర్న్‌పై ప్రజలకు అవగాహన వస్తుందని, ప్రస్తుతం ఉన్న అపో హాలు కూడా తొలుగుతాయన్నారు. అదే విధంగా సుభాష్‌రోడ్డు లోని ఒక ప్రైవేట్ లాడ్జ్ వద్ద రహదారి విస్తరణ అస్తవ్యస్థంగా జరుగుతోందని చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని, ఇది సరికాదన్నారు. లాడ్జ్ యజమాని సంబంధిత స్థలంలోనే భవనాన్ని నిర్మించుకున్నారని, ఎక్కడా రోడ్డు ఆక్రమణచేయలేదన్నారు. కొత్త కాలువ నిర్మాణం కూడా నిబంధనల మేరకే చేపట్టడం జరిగిందన్నారు. కేవలం అపోహలతోనే ఆరోపణలు చేస్తున్నారు తప్పా రోడ్డు నిర్మాణంలో కానీ భవనాల తొలగింపులో కానీ ఎక్కడా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవడం లేదని, ప్రజా ప్రతినిధుల సూచనల ప్రకారం పనులు జరగడం లేదని, ఆయన స్పష్టం చేశారు.

# కోనాపురం సబ్‌సెంటర్‌ను తనిఖీ చేసిన డాక్టర్ రాజేష్‌కుమార్


తాగునీటిని పరిక్షీస్తున్న డాక్టర్

**బ్రహ్మసముద్రం నవంబర్ 23 ప్రభాతవార్త, :** మండలంలోని కోనాపురం సబ్ సెంటర్‌ను ప్రజావేధ్యాదికారి రాజేష్‌కుమార్ తనికీ చేశారు. సెంటర్‌లో ప్రజల కు అందిస్తున్న వైద్యం కావలసిన మందులు వున్నాయాఅన్న విషయం అడిగితెలుసుకొని ప్రజలకు వైద్యం అందించారు. అనంతరం గ్రామంలో ప్రజలు ఒళ్ళునొప్పులతో భాదపడుతున్నారని తెలుసుకొన్న గ్రామంలోని తాగునీటిలో ఫ్లోరీడ్ టెస్ట్ చేశారు వాటర్‌లో ఫ్లోరీడ్ శాతం సరిగానేవుందని చెప్పారు. అనంతరం ప్రజలు వాడుతున్న ఉప్పులో అయోడిన్ శాతం తకుకవగావుందని ప్రజలు అయోడిన్‌వున్న ఉప్పునే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఏయన్‌యం, అశా కార్యకర్తలు పాల్గోన్నారు

# ఘనంగా శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** పట్టణంలోని దొడగట్ట రోడ్‌లో ఉన్న శ్రీ సత్యసాయి వాటర్ ట్యాంక్ ఆవరణంలో సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాటర్ సప్లై ప్రాజెక్టు కార్మికులు బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు.


బాబా చిత్రపటాన్ని ఉంచి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**బొమ్మనహాళ్, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు సైన్స్ పట్ల టెక్నాలజీ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం హైస్కూల్ పరిధిలో మాత్రమే నిర్వహించామని బయోగ్యాస్, గాలి మరలు, అగ్రికల్చర్, సోలార్ ద్వారా విద్యుత్‌ఉత్పత్తి వాటిపై విద్యార్థులతో పరిశోధనలు నిర్వహించామని, అందులో ప్రథమ, ద్వితీ, తృతీయ స్థాయిలను పొందిన విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యాయులు కె.ఆర్.సునీత, ఎం.సరస్వతి, వారితోపాటు విద్యార్థులు, విద్యార్థినీలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మహత్య యత్నం చేసుకున్న వారిలో వ్యక్తి మృతి

**బొమ్మనహాళ్, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామంలో నివాసం గల ముస్లిం సలీం బాషా వారి కుటుంబ సభ్యులు నవంబర్ 11వ తేది ఉదయం కుటుంబ కలహాలతో క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నారు. నవంబర్ 15వ తేది బళ్లారి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ షేకన్‌బి, మన్సూరు బాషా మృతి చెందారు. బుధవారం 23వ తేది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సలీమ్‌బాషా మృతిచెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసిన గ్రామంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. పేద ముస్లిం కుటుంబానికి జరిగిన అన్యాయంపై పోలీసులు న్యాయం చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.


మృతి చెందిన సలీమ్ బాషా

# విద్యుత్ ప్రమాదంలో మహిళా రైతు మృతి


విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మహిళా రైతు


ప్రమాదానికి గురైన స్టార్టర్ బాక్స్


విద్యుత్ స్తంభం నుంచి తెగిపోయిన వైరు

**బొమ్మనహాళ్, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో బుధవారం విద్యుత్ ప్రమాదంలో బోయవాణి (27)మృతి చెందినట్లు భర్త ఓబులేసు తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు దర్గా హొన్నూరుగ్రామంలోని వాసం ఉన్న బోయ ఓబులేసు పొలం పనుల కోసం పొలంలో సాగు చేసిన మొక్క జొన్న పంటకు క్రిమి సంహారక మందు పిచికారి చేయడానికి భార్య భర్తలు ఇద్దరూ ఉదయం పొలానికి వెళ్లారు. ఉదయం 9 గంటలకు పొలానికి వెళ్లి మందు పిచికారి చేయడానికి నీళ్ల కోసం మోటర్ ఆన్ చేయడానికి స్టార్టర్ వద్దకు వెళ్లిన మహిళా రైతు ఎంత వరకు రాకపోవడంతో దగ్గరకి వెళ్లి చూడగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు భర్త తెలిపారు. విద్యుత్ స్తంభం నుంచి వైర్లు తెగి స్టార్టర్ బాక్సుపై పడటంతో విద్యుత్ సరఫరా అయి ఆమె ముట్టుకున్న వెంటనే షాక్‌కు గరై మృతిచెందినట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారంలో విద్యుత్ వైర్లు తెగి కూలీలు వెళ్తున్న ట్రాక్టర్‌పై పడి 5 మందికూలీలు చనిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. ఆ సంఘటన మరువక ముందే రెండో ప్రమాదం జరగటంతపై విద్యుత్ అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాలకు వెళ్లాలంటే విద్యుత్ వల్ల తిరిగి ఇంటికి చేరుకుంటామోలేదో అన్న భయంతో పొలాల పనులకు వెళ్లడం లేదని కూలీలు తెలిపారు. అధికారులకు ఇంతా జరుగుతున్న చీమ కుట్టినట్లు కూడా లేదని స్థానిక రైతులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా పుట్టపర్తి సాయిబాబా జయంతోత్సవాలు

**బెలుగుప్ప, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయంలో బుధవారం రోజు సాయిబాబా భక్తులు చిత్రపటానికి అభిషేకాలు, పూజలు నిర్వహించి వచ్చిన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేస్తూ పేద మహిళలకు 100 మందికి చీరలు పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో రామమూర్తి, దొనితిమ్మ, శ్రీనివాసులురెడ్డి, యల్లమ్మ, భువనేశ్వరి, సేవ చేసే భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న సాయిబాబా భక్తులు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన శాల


ప్రయోగాలను పరిశీలిస్తున్న సుజల స్రవంతి కంపెనీ వారు

**బెలుగుప్ప, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ బృందం వైజ్ఞానిక ప్రదర్శన శాల నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శన చూడటానికి ఆర్డిటి బృందం, సుజల స్రవంతి కంపెనీవారు కూడా విద్యార్థులు చేసిన ప్రయోగాలను చూడటానికి ఆసక్తి చూపుతూత్రి ప్రయోగాన్ని వచ్చిన అతిథులకు వివరిస్తూ, విద్యార్థులకు ఇంకా ఎక్కువప్రయోగాలు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండారెడ్డి, నాగరాజు, శంకర్‌రెడ్డి, ఎరిస్వామి, మహ్మద్ రఫి, అనురాధ, ఉమామహేశ్వర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

**లేపాక్షి, నవంబర్ 23 ప్రభాతవార్త :** పర్యాటక కేంద్రమైన లేపాక్షి దుర్గ వీరభద్రస్వామి దేవాలయం సమీపాన వున్న అన్నదాన భవన నిర్మాణానికి చోళసముద్రం గ్రామం సి.ఆర్ విజయలక్ష్మి తరుపున ఆమె కుమారుడు అమెరికాలో నివాసం వుంటున్న కేశవమూర్తి 10,116 రూపాయలను బుధవారం మండల కన్వీనర్ నారాయణ స్వామి, మండల వైస్ ఎంపిపి అంజనరెడ్డి చేతుల మీదుగా అన్నదాన కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందచేస్తున్న దృశ్యం

# ఆలయ ప్రధాన ద్వారం మూయడం విశ్వానికి అరిష్టం

-హిందూ సంఘాల విమర్శలు


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**లేపాక్షి, నవంబర్ 23 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీవీరభద్రస్వామి ఆలయం విశిష్టత చాలా అద్భుతమైందని అలాంటి ఆలయాన్ని మంగళ వారం పర్యాటకశాఖామంత్రి రోజా సందర్శించి స్వామివారిని దరి ్శంచు కోవడం జరిగింది. ఇందులో భాగంగా భక్తులను ఆలయంలోకి రానివ్వకుండా ఆలయ ప్రధాన ద్వారాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా మూసివేశారు. ఈ విషయంపై పలు హిందూ సంఘాలు విమర్శలు కురిపించాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద భజరంగ్‌దళ్ మండల అధ్యక్షులు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్తీక్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఆయన మాట్లాడుతూ లేపాక్షి ఆలయానికి ఎంతో మంది విఐపిలు, వివిఐపిలు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ పార్టీల నాయకులు దర్శనం నిమిత్తం వచ్చారు కానీ ఎప్పుడూ ఇలా స్వామివారి ప్రధాన ద్వారం తలుపులు మూయలేదని ఇలా ఎప్పుడు పడితే అప్పుడు ప్రధాన ద్వారం తలుపులు మూసివేయడం గ్రామానికే కాదు, విశ్వానికి అరిష్టమని తెలిపారు. ఒక మంత్రి హోదాలో ఇలా హిందూ మనోభావాలను దెబ్బకొట్టే విధంగా మంత్రి రోజా ప్రవర్తించడం సరికాదన్నారు. మంత్రి రోజాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భజరంగ్‌దళ్ అధ్యక్షులు నవీన్‌కుమార్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి శివ, దత్త, రాజు, నవీన్‌కుమార్, హరీష్‌గుప్తా, సాయి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు చైర్మన్ భోజరాజ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు నియామకం

**రాయదుర్గం టౌన్, నవంబర్ 23 ప్రభాత వార్త :** రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదేశాల మేరకు రాయదుర్గం నియోజకవర్గం మార్కెట్ యార్డు నూతన చైర్మన్ భోజరాజ్ నాయక్, వైస్ చైర మ్న్ మేకల శ్రీనివాసులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుధవారం మాట్లాడుతూ తమ ఎంపికకు కృషి తోడ్పాటు అందించిన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


ఎంపికైన మార్కెట్ యార్డు చైర్మన్, వైఎస్ చైర్మన్లు

ఫోటో: 23 ఆర్‌వైడి -4 తహశీల్దార్‌కు వినతి ఇస్తున్న సిపిఐ నాయకులు

అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాయదుర్గం, నవంబర్ 23 ప్రభాతవార్త)

జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలతో అతివృష్టి, అనావృష్టితో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని అపార నష్టాన్ని చెవి చేశారు. టమోటా, వేరుశనగ, పత్తి, అముదము, జొన్న , మొక్కజొన్న పంటలతోపాటు ఉద్యానపంటలు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకుని రైతులు పంటలు సాగు చేసి పంట చేతికందక తీవ్ర నష్టం జరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్నా వైసీపీ పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండా నష్ట పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని రాయదుర్గం సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున, దుర్గన్న, వెంకటేసులు, లక్ష్మన్న, హనుమంతు, రామాంజి ఆంజినేయులు ప్రభుత్వ తీరు.. పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై మండి పడ్డారు. పంటలు సాగు చేసిన నష్టపోయిన రైతులకు ఒక్కొ ఎకరాలకు రూ. 25 వేలు. పండ్ల తోటలు సాగు చేసిన నష్టపోయిన రైతులకు రూ. 50 వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతి పత్రం అంజేశారు.

# ఆర్‌బికె కేంద్రాల సిబ్బందికి శిక్షణ


మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్సి మద్దిలేటి

**రాయదుర్గం, నవంబర్ 23 ప్రభాతావర్త :** నియోకవర్గ పరిధిలోని కణేకల్లు, బోమ్మనహాల్, డి. హీరేహాల్ గుమ్మగట్ట రాయదుర్గం మండలాల పరిధిలోని 79 రైతు భరోసా కేంద్రాల్లోని సిబ్బందికి జిల్లా వనరుల కేంద్రం వారు కెపాసిటి బిల్డింగ్ నిమిత్తం ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్సి మద్దిలేటి ఆధ్వర్యంలో బుధవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ పొలంబడి కార్యమ్రం ఏఏ విధంగా నిర్వహించుకోవాలో తెలియజేయడంతోపాటు పొలంబడిలో ఖచ్చితంగా పాటించాల్సిన అంశాలు, పద్ధతులను గురించి తెలియజేశారు. పండ్ల తోటల పెంపకంలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్ లక్ష్మానాయక్, ఐదు మండలాల వ్యవసాయ అధికారులు శ్రావణ్‌కుమార్, నిర్మల్‌కుమార్, అహ్మద్ భాషా, కృష్ణ కిశోర్‌రెడ్డి, కె. మహేంద్ర, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ అవినీతి దుశ్చర్యలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే టిడిపి ధ్యేయం

- ఇదేం కర్మ మన రాష్ట్రానికి అన్న జగన్ సర్కారుపై మండి పాటు
- జగన్‌రెడ్డి పాలన అనుభరాహిత్యమే
- మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు


మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

**రాయదుర్గం, నవంబర్ 23 ప్రభాతవార్త :** వైసీపీ నాయకుల అవినీతి దుశ్చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్రానికి చంద్రబాబు అవసరాన్ని తెలియజేయాల్సిన సమయం అసన్నమైందని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. రాయదుర్గంలో బుధవారం ఆయన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమంపై క్లస్టర్ , యూనిట్ ఇంచార్జీల సమావేశంలో ప్రసంగించారు. మూడున్నరేళ్ల సీయం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురతున్నారన్నారు. ఆయన అనుభవరాహిత్యం వల్ల రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. వింత వైఖరి, ఏక పక్ష ధోరణితో తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రానికి అధోగతి పట్టిందన్నారు. అభివృద్ధి పూర్తిగా అడుగంటిందని, సంక్షేమం సైతం అరకొరగా అమలవుతోందన్నారు. సియం కక్ష పూరిత చర్యలతో రాష్ట్రంలో సామాన్య ప్రజానీకం స్వేచ్ఛగా మాట్లాడలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మూడున్నరేళ్లలో చేసిన అభివృద్ధి కన్నా, ప్రశ్నించిన వారిపై పెట్టిన కేసులే ఎక్కువన్నారు. పేదల, రైతుల వ్యతిరేక పాలనపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి డిసెంబర్ 1వ తేదీ నుంచి ఇదేమి ఖర్మ.. ఈ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో యూనిట్ ఇంఛార్జీలు, బూతు కమిటి ప్రతినిధులు, ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు బలరామిరెడ్డి, లాలేప్ప, క్లస్టర్ ఇంచార్జీలు ధనుంజయ్య, కేశవరెడ్డి, ఆనందరాజు, గొల్ల నాగరాజు, పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్ కాలువ సన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబ ఆత్మహత్య కేసుల్లో నిజాలను నిగ్గుతేల్చాలి

**రాయదర్గంటౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త :** బొమ్మణహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డి వేధింపుల వల్ల ఆత్మహత్యకు యత్నించిన ముస్లిం మైనార్టీ కుటుంబంలో మరొకరు బుధవారం చనిపోవడం అత్యంత విషాదమని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన చెందారు. బుధవారం ఆయన రాయదుర్గంలో పత్రికా ప్రకటనలో తెలియజేశారు. పోలీసు వేధింపులతో ముస్లిం కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్యంరే ప్రయత్నించగా ఇప్పటికే తల్లికొడుకు మరణించారన్నారు. మూడో వ్యక్తి కుటుంబ పెద్ద సలీం బళ్ళారి ఆసుపత్రిలో కన్నుమూయడం బాధాకరమన్నారు. ముగ్గురి మరణానికి అసలైన కారకుడెవరన్నది తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. హెడ్ కానిస్టేబల్ రఘునాథ్‌రెడ్డి మా కుటుంబాన్ని ఎన్ కౌంటర్ చేస్తానని బెదిరించినందుకే తమ అమ్మ , నాన్న, తమ్ముడు ఆత్మహత్య చేసుకొనున్నట్లు బాధిత కుటుంబ సభ్యుడు మహబూబ్ బాషా స్పష్టంగా తెలిపాడన్నారు. అదే రోజు నాలుగైదుగంటలు గడిచాక తిరిగి అతనితో తప్పుడు స్టేట్‌మెంట్ ఇప్పంచడం న్యాయమా ? అనికాలవ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతను నిష్పాక్షికంగా పనిచేసే ఉన్నతాధికారికి అప్పగిస్తే తన వద్దనున్న ఆధారాలను కూడా ఇస్తానన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలి - ఎమ్మెల్యే


హౌసింగ్ రివ్యూలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కదిరి, నవంబర్ 23, ప్రభాతవార్త :** కదిరి మున్సిపల్, మండలాల్లో లబ్ధిదారులతో హౌసింగ్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేలా హౌసింగ్, రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి ఆదేశించారు. ఇందులో భాగంగా బుధవారం కదిరి మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ సిబ్బంది, హౌసింగ్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు ఎంత మంది ఉన్నారో అలాగే టిడ్కో ఇళ్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులకు వారికి, టిడ్కో నందు ఇళ్ల కేటాయించిన వారి లిస్టును డిసెంబర్ 5 లోగా నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 21న ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నిసాసాదిక్, హౌసింగ్ డిఈ షామీర్, మున్సిపల్ డిఈ చక్రవర్తి, వైస్ చైర్మెన్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో వైఎస్‌ఆర్‌జగన్నన శాశ్విత భూ హక్కు- భూ రక్ష పథకం ( రీ సర్వే)

- లాంఛనంగా నవంబర్ 25న ప్రారంభం- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్


జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో :** వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూ హక్కు-భూ రక్ష పథకం (రీ సర్వే) జిల్లా స్థాయిలో అనంతపురంలోని 5 నియోజకవర్గాల్లో లాంఛనంగా ఈ నెల 25న ప్రారంభించనున్నామని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 21, 2020న వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూ హక్కు- భూ రక్ష పథకాన్ని ప్రారంభించిందన్నారు. అనంతపురం జిల్లాలో, రీ సర్వే మొదటి దశ సందర్భంగా 8-9 నెలల మధ్య కాలంలో 13 మండలాల్లో 42 గ్రామాల భూమి, రెవెన్యూ రికార్డులను ఆధునీకరణ చేయటం జరిగిందన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రీ సర్వే జరిగిందని, డ్రోన్లు, నిరంతరాయంగా పనిచేసే రిఫరెన్స్ స్టేషన్లు, జిఎన్ఎస్ఎస్ రోవర్లు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దేశంలోనే ఈ సమగ్ర రీ సర్వేను చేపట్టిన మొదటి రాష్ట్రం మనదేనన్నారు. గ్రామ కంఠం, పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులతో సహా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను సర్వే చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాన్ని ప్రారంభించదన్నారు. ఈ గ్రామ స్థలాలు, మున్సిపల్ భూములను కూడా తొలిసారిగా సర్వే చేస్తున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో ఈ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టబడిందని, రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2023 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని జెసిపై ప్రకటనలో తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ, సర్వే, పంచాయితీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ శాఖల సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టారన్నారు. ఇప్పటి వరకు అనంతపురం జిల్లాలో ఈ క్రింది పనులు రీ సర్వే ద్వారా పూర్తి చేయటం జరిగిందన్నారు.

# ఎమ్మెల్యే ఇంట కేంద్రమంత్రి


ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీదర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దంపతులు

**పుట్టపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త :** పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నాయకులు బుధవారం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం తన ఇంటికి ఆహ్వానించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, కేంద్ర నెహ్రు యువకేంద్రం ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు మంత్రి కిషన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళారు. అక్కడ వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి దుద్దుకుంట కుటుంబ సభ్యులతో కలసి ఫోటోదిగారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు ఇక్కడకు విచ్చేసినందుకు, బాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుదామని పిలుపునిచ్చినందుకు పుట్టపర్తి పర్యాటక రంగ అభివృద్ధి సహకరిస్తామని హామీ ఇచ్చినందుకు స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కిషన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సత్యసాయి వినామాశ్రయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎమ్మెల్యే వీడ్కోలు పలికారు.

# అంగరంగ వైభవంగా భగవాన్ స్వర్ణ రథోత్సవం,జూలోత్సవం

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం స్వర్ణ రథోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం ప్రశాంతి నిలయంలోని మాడ వీధులలో స్వర్ణ రథంపై భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఉంచి ఊరేగింపు నిర్వహించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులుచక్రవర్తి, నాగనంద, నిమష్ పాండేలతో పాటు జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్‌లు ఈ స్వర్ణరథోత్సవ వేడుకల్లోపాల్గొన్నారు. ఈవేడుకలను తిలకించడానికి సత్యసాయి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ప్రశాంతి నిలయం భక్తులతో కిటకిటలాడింది. అంతకుమునుపు ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఉయ్యాలలో వేసి జూలోత్సవంతో పవళింపు సేవ నిర్వహించారు. ఈ సేవను తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**రాప్తాడు, నవంబర్ 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జి. కొత్తపల్లి గ్రామంలో బుధవారం గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరై గడపగడకు వెళ్లి మూడేళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్దిని ప్రజలకు వివరించి లబ్ది పత్రాలను ఆయా కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి అయిన తరువాత బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారన్నారు. జన్మభూమి కమిటిలు సిఫార్సులు చేసిన వారికే పథకాలు దక్కేవన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర ్పంచులు, చైర మ్నన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

# మహిళా భద్రతకు కొండంత అండ దిశ యాప్

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, నవంబర్ 23 ప్రభాతవార్త :** మహిళల భద్రతకు మన జగనన్న ఆలోచనతో చేపట్టిన దిశ యాప్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రశంసలు పొందుతోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని లోలూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1.10 కోట్ల దిశ యాప్ రిజిస్ట్రేషన్లు జరిగాయని, 23వేల కాల్స్ వస్తే తక్షణమే పోలీసులు స్పందించారని, 3,560 ఘటనల్లో బాధితులకు పోలీసులు అండగా ఉన్నారని, 2,323 కేసుల్లో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వివరించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి జగనన్న వైఎస్ఆర్ చేయూత, ఇబిసి నేస్తం, డ్వాక్రా రుణాలు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో అండదండలు అందిస్తున్నారని తెలిపారు. అక్క చెల్లెమ్మలకు తోబుట్టువుగా ఉంటానని ఆనాడు మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో కొండూరు సరస్వతి ఇంటికి వెళ్లి జగనన్న రాసిన లేఖను ఎమ్మెల్యే చూపించారు. ఈ మూడున్నరేళ్లలో జగన్న సంక్షేమ పథకాలు, ఆ కుటుంబానికి అందిన వివరాలు ఆమె తెలిపారు. జగనన్న విద్యాదీవెన ద్వారా 1.33లక్షలు, వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 62వేలు, వైఎస్ఆర్ ఆసరా ద్వారా 13,724, వైఎస్ఆర్ సున్నా వడ్డీ 9960, వైఎస్ఆర్ సున్నా వడ్డీ డ్వాక్రా సంఘం 4,673, వైఎస్ఆర్ పంటల భీమా ద్వారా 2,340, జగనన్న వసతి దీవెన ద్వారా 21,800, ఇబిసి నేస్తం ద్వారా 15వేలు, హక్కు పత్రం+ఇల్లు 2.50లక్షలు మొత్తం చేకూరిన లబ్ది 5,12,506 రూపాయలు. అందినట్లు ఆమె చదివి వినిపించారు. ఈసందర్భంగా లబ్దిదారులు కొండూరు సరస్వతి మాట్లాడుతూ.. అర్హత ఉంటే జగనన్న సంక్షేమ పథకాలు అన్ని నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడుతున్నాయన్నారు. పలు సంక్షేమ పథకాల ద్వారా మాకు లబ్ది కలిగిందని, ఇది మాకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యేలు ప్రజలకు చేరువ కావడం శుభ పరిణామం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, ఎంపిపి యోగేశ్వరి, జడ్పిటిసి కంచిరెడ్డి సుధ, తహశీల్దారు ఈశ్వరమ్మ ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

## ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించాలి

**- ఆడిటోరియం నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించండి**

**- మంత్రి రోజాకు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వాల్మీకి హరి వినతి**

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 23 ప్రభాతవార్త**



మంత్రి రోజాకు వినతిపత్రం అందిస్తున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించాలని, గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఆడిటోరియంలు నిర్మించాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లాయర్ వాల్మీకి హరి కోరారు. ఉమ్మడి అనంతపురంజిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర క్రీడా పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కె రోజా బుధవారం ఏపి యాదవ కార్పోరేషన్ చైర్మన్‌హరీష్ యాదవ్ ఇంటికి విందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ యువజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మవరం నియోజకవర్గ చిగిచెర్ల గ్రామంలో దాదాపు 80 మంది విద్యార్థులు హాకీ, జూడో క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్నారని, ఇటీవల కేరళలో జరిగిన సౌజన్య నేషనల్ టోర్నమెంట్‌లో యశ్విత అను క్రీడా కారిణి కాంస్య పథకం కూడా సాధించారన్నారు. చిగిచెర్ల గ్రామ క్రీడా కారులను గుర్తించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఆడిటోరియం నిర్మాణం కోసం 25 లక్షలు కేటాయించిందని, అందులో ఎనిమిది లక్షలు జిఎస్‌టి రూపంలో కట్ కావడంతో 16 లక్షలతో ఆడిటోరియం నిర్మాణం ముందుకు సాగడం లేదన్నారు. కావున మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వాల్మీకి హరితోపాటు నగర అధ్యక్షులు జశ్వంత్ వ్యాస్, బిసి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు విష్ణు, హేమ, కిరణ్, హిందూ సాయి నవీన్, సతీష్ నాయకులు పాల్గొన్నారు.

## వార్డెన్లను భయభ్రాంతులకు గురి చేయడం తగదు



డీడీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌కు స్పెషల్ ఆఫీసర్లను నియామించి వార్డెన్లను భయభ్రాంతులకు గురి చేయడం తగదు అని ఏపి హాస్టల్ వార్డెన్ల సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు రామునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురాంజి నేయులు బుధవారం ఎస్సీ వేల్ఫేర్ డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....అనంతపురం జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్‌కు స్పెషల్ ఆఫీసర్లను నియామించారన్నారు. అయితే ఈ విధంగా రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ లేదన్నారు. మన అనంతపురం జిల్లాలో మాత్రమే స్పెషల్ ఆఫీసర్లను నియామించారన్నారు. అయితే స్పెషల్ ఆఫీసర్లకు ఇచ్చిన ప్రొఫార్మలో వార్డెన్లు మెయింటినెన్స్ చేయలేని రికార్డులను పొంద పరచడం జరిగిందన్నారు. ఉదాహరణకు టిబిఆర్, క్యాష్ బుక్స్, తదితర ఏఎస్డ బ్ల్యూవో (డిడివో)కు సంబంధం ఉన్నటువంటివి పరిశీలిస్తున్నారన్నారు. కావున ఆ ప్రొఫార్మ నుండి పలు అంశాలను తొలగించాలన్నారు. ఇంతకు మందు కూడా జిల్లాలోని హాస్టల్స్‌కు స్పెషల్ ఆఫీసర్లను నియామించారని, అయితే ఆ స్పెషల్ ఆఫీసర్లు మౌళిక వసతులను మాత్రమే చూడాలని ప్రొఫార్మలో పొందుపరిచా రన్నారు. కానీ ప్రస్తుత ప్రొఫార్మలో స్టోర్ రూంలోని నిత్యావసర సరుకులను, ఆర్థిక వివరాలకు సంబంధించిన రికార్డులను పొందుపరచారని, అందువలన స్పెషల్ ఆఫీసర్లు స్టోర్ రూం, వంట గదికి ఎక్కువ నప్రాధాన్యత ఇస్తూ వసతులను చూడకుండా వార్డెన్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కావున స్టాక్‌కి సంబంధించిన అంశాలను ఆ ప్రొఫార్మ నుండి తొలగించాలని కోరారు. అంతే కాకుండా కొంత మంది స్పెషల్ ఆఫీసర్లు హాస్టల్స్‌కు రాకుండా వారి క్రింద స్థాయి సిబ్బందిని పంపించి వార్డెన్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇంకా కొంత మంది స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ అసిస్టెంట్లను ప్రతి రోజు ఉదయం, సాయంత్రం హాస్టల్స్‌కి పంపి ఫోటోలు, వీడియోలు తీసి పంపమని ఆదేశిస్తున్నారన్నారు. కావున ఆ ప్రొఫార్మలోని పలు అంశాలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు భాస్కర్‌రెడ్డి, జిల్లా నాయకులు జగన్నాథం, సంజీవ రాయుడు, వసంత, భాష పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసిపిలోకి పలువురు చేరిక



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**తనకల్లు, నవంబర్ 23, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాకుంట్లపల్లికి చెందిన టిడిపి నాయకులు సిద్దప్ప, రవికుమార్ మరియు వారి అనుచరులు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో వైసిపిపార్టీలోకి చేరడం జరిగింది. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, సర్పంచ్ నాగేంద్రబాబు, ఎంపిటిసి ఈశ్వరప్ప, శ్రీనివాసులునాయుడు, ఈతోడు రామ్మోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాందేశాయి. చిదానందరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్కేయూ విసిని కలిసిన ఎమ్మెల్సీ విప్ గోపాల్‌రెడ్డి

**ఎస్కేయూ, నవంబర్ 23 ప్రభాతవార్త**



ఉపకులపతిని సన్మానిస్తున్న గోపాల్‌రెడ్డి

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డిని ప్రభుత్వ ఎమ్మెల్సీ విప్ గోపాల్‌రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 3 స్టార్ ర్యాంకింగ్ సాధించడంలో ఉపకులపతి పాత్రను ఆయన కొనియాడారు. విశ్వవిద్యాలయ ప్రగతికి ఆయన చేపడుతున్న సంస్కరణలను కొనియాడారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయాన్ని అగ్రస్థానాన్ని జాతీయ స్థాయిలో నిలపడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సహకారంతో, జిల్లాప్రజా ప్రతినిధుల సహకారంతో విశ్వవిద్యాలయం అన్ని రకాల ఉద్యోగుల సహకారంతో విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకునే విధంగా ప్రయత్నం చేస్తానని ఉపకులపతి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, రెక్టార్, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణకుమారి, బోధనేతర సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, ప్రస్తుత అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి, ఎం.రాము, చిత్రా శాంతలింగం, మాజీ కార్యదర్శి సాకే గోవిందు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఫారిన్ డిప్లమా కోర్సు పరీక్షల పరిశీలన



పరీక్షలను పరిశీలిస్తున్న ఉపకులపతి రామకృష్ణారెడ్డి

**ఎస్కేయూ, నవంబర్ 23 ప్రభాతవార్త**

ఎస్కేయూ ఆర్డిటి సంయుక్తంగా నిర్వహిస్తున్న పిజి డిప్లమో కోర్సు ఫ్రెంచ్, జపనీస్, జర్మన్‌కోర్సు పరీక్షలను ఉపకులపతి రామకృష్ణారెడ్డి, స్కిల్ డెవలప్ మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగభూషణ్ రాజులు పరిశీలించారు. 924 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎస్కేయూ ఆధ్వర ంయలో ఈ పరిక్షలు నిర్వహించారు. ఆర్‌డిటి ఎస్కేయూ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందించనున్నాయి.

## క్యాట్‌లెవెల్ 2కు చైతన్య విద్యార్థుల ఎంపిక



క్యాట్‌లెవెల్ 2కు ఎంపికైన విద్యార్థులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త**

కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలోని 132 మంది విద్యార్థులు క్యాట్‌లెవెల్ వన్ నుంచి లెవెల్ 2 కు సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంఆ ఏజిఎం సుబ్బారెడ్డి, విద్యార్థులందరినీ అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి, విద్యార్థులు ఈ విజయాలను సాధజంచడానికి ఉపాధ్యాయుల కృషి, ప్రణాళికలతో కూడిన పర్యవేక్షణ చాలా బాగుందని ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్లు రిషి బాల అప్పలనాయుడు, ఏఓ గోపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ, భారతి ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కరుణ, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విజయచంద్రుడుకు పిహెచ్‌డి డాక్టర్ ప్రధానం



విజయచంద్రుడు

**ఎస్కేయూ, నవంబర్ 23 ప్రభాతవార్త**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో పరిశోధనలు చేసినందుకుగాను విజయ చంద్రుడుకు పిహెచ్‌డి డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈయన ఎకనామిక్స్ విభాగం విశ్రాంత సీనియర్ ఆచార్యులు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె.దసరారామ య్య పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీల ఆదాయ వనరులు, వ్యయాలు-ఒక అధ్యయనం అన్న అంశంపై పరిశోధనలు చేశారు. డాక్టరేట్ రావడం పట్ల విభాగం ఆచార్యులు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## అస్మిత్‌రెడ్డిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**



కాలవ శ్రీనివాసులు

తాడిపత్రి పట్టణంలోని మూడో వార్డులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డిపై జరిగిన రాళ్లదాడిని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ఖండించారు. అక్కడ టిడిపికి వస్తున్న జనాధరణను ఓర్వలేకే వైసీపీ భౌతికదాడులకు తెగబడుతోందన్నారు. పట్టణంలోనే వైసీపీ రౌడీ మూకలు రాళ్ల దాడికి దిగడం శాంతి భద్రతల డొల్లతనాన్ని చాటుతోందన్నారు. పోలీసుల ఏకపక్ష ధోరణి ముఖ్యంగా అక్కడి డిఎస్పీ అధికార పార్టీకి కొమ్ముకాయడం ఇటీవల వివాదాస్పదమైందన్నారు. ఈనేపథ్యంలో అస్మిత్‌రెడ్డి లక్ష్యంగాజరిగిన దాడికి ఆయన ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోలేని పిరికి పందలే ఇలాంటి దుస్సాహసాలకు ఒడిగడతారని కాలవ దుయ్యబట్టారు. రాళ్ల దాడికి పాల్పడ్డ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీ రాప్తాడు పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

**రాప్తాడు, నవంబర్ 23 ప్రభాతవార్త**



పోలీసు సేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ

రాప్తాడు పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఫక్కీరప్ప బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల కట్టడికి కృషి చేయాలని ఆదేశించారు. తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఇతర విభాగాలతో కలిసి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. క్రైం అగనెస్ట్ ఉమెన్, ఎస్సీ, ఎస్టీల నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. గ్రామాల్లో సిసి కెమేరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో మమేకమయ్యేలా పోలీసుల పని తీరు ఉండాలని సూచించారు. గ్రామ పోలీసులను సమన్వయం చేసుకుని నేరాలు తీవ్రం కాకుండా మొగ్గ దశలోనే అణిచి వేయాలన్నారు. పోలీసు స్టేషన్ సిబ్బంది తో ముఖా ముఖి సమావేశయ్యారు. సిబ్బంది సాధక బాధకాలను అడిగి తెలుసు కోవడంతో పాటు పోలీసు విధుల పట్ల దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీతోపాటు ఇటుకలపల్లి సిఐ మోహన్, రాప్తాడు ఎస్ఐ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్పీ సమీక్ష సమావేశం

**అనంతపురం క్రైం, నవంబర్ 23 ప్రభాతవార్త**





మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో తాడిపత్రి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. హత్యకేసులు, హత్యాయత్నం కేసులు, ఫోక్సో/రేప్ కేసులు, క్రైం అగనెస్ట్ ఉమెన్, గర్ల్స్, మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డుప్రమాదాలు, 174 సిఆర్ పిసి కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌వర్క్ పెండింగ్ ఎన్‌బిడబ్ల్యూఎస్, ఎన్‌డిపిఎస్ కేసులు, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్ గురించి సమీక్ష చేశారు. తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీసు అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని, నిర్ణీత గడువులోపు పెండింగ్‌కేసులను పరిష్కారం దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీటు, సమన్లు, నాన్‌బెయిలబుల్‌వారెంట్లుపెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా కేసులు ఛేదింపుకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు, మెలుకువలను అధికారులకు వివరించారు. ఈ సమావేంలో తాడిపత్రి డిఎస్పీ చైతన్య, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## సత్తార్‌కి నివాళులు అర్పించిన బండారు శ్రావణిశ్రీ



సత్తార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, నవంబర్ 23 ప్రభాతవార్త**

తెలుగుదేం పార్టీ కార్యకర్త తాడిపత్రి సత్తార్ భౌతిక దేహానికి బండారు శ్రావణిశ్రీ నివాళులు అర్పించారు. శింగనమల మండల కేంద్రంలోని చిన్న కాలువ వీధిలో నివాసముంటున్న తాడిపత్రి సత్తార్ కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు సాయంత్రం నాలుగు గంటల సమయంలో తుది శ్వాస విడవడం జరిగింది. ఇది తెలుసుకున్న తెలుగు దేశం ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ సత్తార్ నివాసానికి వచ్చి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.. మీకు ఎల్లవేళలా తెలుగుదేశంప ఆర్టీ అండగా ఉంటుందని మీరు అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పామిడి అబ్దుల్ జిలాన్ చిదానందనాయుడు, బోయ సత్యనారాయణ, జడేజా శంకర్, నారాయణ, పిల్లుసాబ్, గోవిందరాయుడు, పేటబాసు అనిల్ యాదవ్, బోయ అక్బర్ బెస్త కృష్ణమూర్తి, వద్దే ఆంజినేయులు, సత్తార్, హమాలి నాగరాజు, గొల్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి





తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 23 ప్రభాతవార్త**

అదిక వర్షలతో నష్టపోయిన రైతులను ఆదుకొని తక్షనమే వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి మర్రిస్వామి ఆధ్వర్యంలో బుదవారం మండల తహశీల్దార్ మోహన్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు జిల్లా వ్యాప్తంగా అకాల వర్షలతో నష్టపోయిన వేరుశనగ, పత్తి, ఆముదం, జొన్న, మొక్కజొన్న తదితిర పంటలతోపాటు ఉద్యాన పంటలు అతివృష్ఠితో నస్థపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందదంలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25000 లు పండ్లతోట రైతులకు ఎకరాకు రూ.50000 నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శింగనమల నియోజవర్గం కార్యదర్శి నారాయణస్వామి, మండల కార్యదర్శి మర్రిస్వామి, రైతు సంఘం కార్యదర్శి రామక్రిష్ణ, మండల కార్యవర్గ సభ్యులు వెంకట్, హరిక్రిష్ణ, తిప్పేయిస్వామి, వెంకటేష్, రాము, ఆదినారాయణ తదితిరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**గాండ్లపెంట, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ ఖురేష్ కుటుంబ సభ్యులను బుధవారం కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌భాషా పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ అన్న కొడుకు అయిన ఖురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సంఘటన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుధవారం మృతుడి నివాసానికి వచ్చారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులతో అత్తార్ చాంద్‌భాషా మాట్లాడటం జరిగింది. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ్లానాయక్, శంకర్, బయప్ప, ఆనంద్, నరసింహులు, హైదర్‌వలీ, అల్లాబకాష్, హరినాథ్‌రెడ్డి, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రైతులను ఆదుకోండి

**- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్**

**శింగనమల, నవంబర్ 23 ప్రభాతవార్త**



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అతి వృష్టితో ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బి.చిన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దారు కార్యాలయం వద్ద జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాల వల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాకా రైతులు అప్పుల పాలు అయ్యారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు పంటల భీమా, నష్ట పరిహారం ఎకరాకు 25వేలు అందించాలని, పండ్ల తోటలకు ఎకరాకు రూ.50వేలు, స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా అందించాలన్నారు. అనంతరం తహశీల్దారు ఈశ్వరమ్మకు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తరిమెల రామాంజి నేయులు, మధుయాదవ్, వెంకటరెడ్డి, నారప్ప, కె.చంద్రశేఖర్, స్వరనాగప్ప, చెన్నప్ప, కుళ్లాయప్ప, నాగభయన్న, తాతయ్య, కోనప్ప, మసూద్‌వలి, భూసప్ప, రామాంజినేయులు, ఈశ్వరమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

**ఆత్మకూరు నవంబర్ 23 ప్రభాతవార్త**



బాబా జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో గల సత్యసాయి నీటి సరఫరా పథకం కార్మికులు ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి 97వ జయంతి వేడుకలు బుధవారం వాటర్ పైంప్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలో యంపిపి హేమతల, సర్ప ంచ్ వరలక్ష్మి, స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు, యంపిడిఓ కొండన్న, పాల్గొన్నారు. సత్యసాయి ప్రజలకు అందించిన సేవలును కొని యాడారు. భక్తులకు అన్నదానం సత్యసాయి కార్మికులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి కార్మికులు శ్రీరాములు, హరిప్రసాద్, మార్కేండేయులు, దివాకర్, ఓబన్న, శివ, నరేష్, కేశవ, వెంకటేసులు, మండల ఇంజనీరు హరి కుమార్, సూపర్‌వైజర్ సుమన్‌నాయక్, అంతోనిరెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ఆర్థిక సహాయం

**అనంతపురం రూరల్, నవంబర్23 ప్రభాతవార్త:**



జిట్టా రామ్మోహన్ యాదవ్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరి వాడని ఆయన విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయంను అందించడం జరిగిందని బిసి సంఘం, యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జిట్టా రామ్మోహన్ యాదవ్ తెలిపారు. పుట్టపర్తి జిల్లా రాప్తాదు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల సరిధిలో ఎస్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహానికి తన వంతు సహాయంగా ఐదు వేలు అర్థిక సహాయంను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ యాదవ్ మాట్లాడుతూ చెన్నెకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహానికి బిసి సంఘం తరుపున నా వంతు బాధ్యతగా రూ.5వేలు విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. చిన్న చిన్న మంచి పనులు చేసిన రాజకీయ నాయకుల విగ్రహాలు ఊరు ఊరురా ఏర్పాటు చేయడం జరుగుతుందని కాని భారత రాజ్యాంగాని నిర్మించి ఎన్నో వర్గాల వారికి రిజర్వేషన్ కల్పించిన అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయడంలో ఏలాంటి తప్పులేదన్నారు. రాబోయే కాలంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలు కలసి రాష్ట్రాలను శాసిస్తారాని ఆయన తెలిపారు.

## ముగిసిన ఆత్మకూరు మండల సమావేశం



మండల సమావేశంలో మాట్లాడుతున్న యంపిపి హేమలత

**ఆత్మకూరు నవంబర్ 23 ప్రభాతవార్త**

మండల సర్వ సభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి హేమలత ఆధ్యక్షతన ఏర్పాటుచేశారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారించాలని ప్రజా ప్రతినిధులు అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలపై చర్చించారు. గ్రామాల్లో పరిశుభ్రత నెలకొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొండన్న, తహశీల్దార్ నాగభూషణం, వైఎస్‌ఎంపిపి నీలమ, యంపిటిసిలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలు బోదించాలి



విద్యార్థులకు నీతి కథ పుస్తకాలను అందజేసిన సంస్థ సభ్యులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 23 ప్రభాతవార్త**

విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలు బోధించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లికార్జునమూర్తి అన్నారు. బుదవారం సత్యసాయిబాబా జయంతి సందర్భంగా ఎస్ కె సి సేవాసమితి ఆధ్వర్యంలో భాగ్యనగర్ ఎంపిపి పాఠశాలకు నీతి కథల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తగిన ప్రోత్సహం అందిస్తే ఉన్నతస్థాయికి ఎదుగుతారన్నారు. పుస్తకాలు నాగరికత, అభివృద్ధికి సోపానాలు అన్నారు. ముఖ్యంగా విద్యార్థిదశలో పిల్లలకు నీతి కథల పుస్తకాలను చదివించడం ద్వారా వారు నైతిక మానవ విలువలు నేర్చుకుంటారన్నారు. తద్వారా ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. పాఠశాలకు ప్రభుత్వంతోపాటు ఎస్ కె సి సే వాసమితి వంటి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయం అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి తెలుగు పండితులు జివిరమణ, ఎస్‌కేసి సేవా సమితి వ్యవస్థాపకులు కమలనాథ్ ప్రతినిధులు నవీన్, రాయలసీమ జాగృతి సంస్థ అధ్యక్షులు సాకే శ్రీహరిమూర్తి, జగన్, ప్రజాసంక్షేమ సమితి అధ్యక్షులు తానీషా పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల నిర్మాణాలపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ భాగ్యలక్ష్మి



సమావేశానికి హాజరైన సచివాలయ సిబ్బంది

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త**

అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన, మెప్మాప్రాజెక్టు డైరెక్టర్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, సెక్రెటరీ, హౌసింగ్‌డిపార్ట్‌మెంట్ డిఇల ఆధ్వర్యంలో అనంతపురం నగర పాలక సంస్థలో గల అన్ని సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్నా వార్డు వెల్ఫేర్ కార్యదర్శిలు, మెప్మా సిబ్బంది, మెప్మా ఆర్‌పిలతో నగరపాలక మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేదలందరికీ ఇల్లు, జగనన్న కాలనీలు నిర్మాణము చేయుచున్న, లబ్దిదారుల వాటా అయినరూ.35వేలు చెల్లింపుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ప్రతి సచివాలయ సిబ్బంది లబ్దిదారులకు అవగాహన కల్పిస్తూ లే ఔట్లలో చేపడుతున్న నిర్మాణ పనులను తెలియజేస్తూ వారిని తీసుకుని వెళ్లి ఇంటి నిర్మాణ పనులు ప్రత్యక్షంగా చూపించాలని అదే విధంగా సోమవారంలోపు లబ్దిదారుల నుంచి కట్టించాల్సిన వాట సేకరణ కార్యక్రమం పూర్తి చేయాలని తెలియజేశారు. అందుకు ప్రజాజెక్టు డైరెక్టర్ మెప్మా అనంతపురం వారితో మాట్లాడుతూ.. ఎస్‌హెచ్‌సి జంగం సభ్యుల చేత రూ.35వేలుజమా చేయించాలని కమిషనర్ భాగ్యలక్ష్మి తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, నవంబర్ 23, ప్రభాతవార్త : రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివిసిద్ధారెడ్డి పేర్కొన్నారు. కదిరిరూరల్ మండలంలోని కాళసముద్రంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక రైతులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించారన్నారు. గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అవసరమగు విత్తనాలను, ఎరువులను అందించే విధంగా తగు చర్యలు తీసుకున్నారన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, ఏడిఏ సత్యనారాయణ, ఎంపిడిఓ సుధామణి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఇంద్రారెడ్డి, మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారంకు గొర్రెల పెంపక క్షేత్రం

## - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు బి.కె



మాట్లాడుతున్న సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి

పెనుకొండ, నవంబర్ 23 ప్రభాతవార్త ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం కోసం గొర్రెల పెంపక క్షేత్రం భూములను తీసుకోవడం దారుణమని శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు బి.కె.పార్థ సారధి అన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తున్న గొర్రెల పెపక క్షత్రం భూములను ప్రభుత్వం తీసుకుని లే ఔట్లు వేసి అమ్మకాలు చేయడం దారుణమన్నారు. మేలు జాతి గొర్రెలను ఉత్పత్తి చేసి వాటిని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు గొర్రెల పెంపక క్షేత్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ క్షేత్రంలో ఉన్న భూములను ఇప్పటికే మెడికల్ కళాశాల కోసం 60 ఎకరాలు ప్రభుత్వం తీసుకుందని మిగిలి ఉన్న భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి సొమ్ము చేసుకోవడం కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. భవిష్యత్తు తరాల కోసం ఈ భూమిని ఉపయోగించాలన్నారు. ప్రస్తుం జగనన్న లే అవుట్ల కసం 51.2 ఎకరాలను కేటాయించాలని నివేదికలో పంపారని, లే అవుట్ పేరుతో భూమిని ఇచ్చుకుంటూ పోతే ఈ గొర్రెల పెంపక క్షేత్రంకు ఉన్న 578 ఎకరాల్లో వాణిజ్య అవసరాల కోసం ప్రభుత్వం కొంత భూమిని సేకరించడం మొదలు పెట్టి మెడికల్ కళాశాల నిర్మాణం కోసం అప్పట్లో 60 ఎకరాలను ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రస్తుతం మరో 50 ఎకరాలు అహుడా ప్లాట్లు వేసి అమ్మకం కోసం భూమిని చదును చేస్తున్నారన్నారు. పశుసంవర్ధక శాఖ భూమి ఇవ్వడానికి మొదట్లో వీలు పడదని చెప్పినా ఆ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ భూమిని అహుడాకు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని, ఎంత వరకు కరెక్ట్ అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అత్యధిక పశు సంపద కలిగి ఉందని అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో దాదాపు 48 లక్షల గొర్రెలు, 9 లక్షల వరకు మేకలు పెరుగుతూ రైతులు ఉపాధి పొందుతున్నారన్నారు. భారీగా పశు సంపదను కలిగి ఉన్న ఈ జిల్లాలో వాటి పెంపకానికి ఊతం ఇచ్చేలా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసింది పోయి, ప్రభుత్వం లే ఔట్ల కోసం ఈ భూమిని కేటాయించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అధయక్షులు, మాజీ జడ్పిఇసి చిన్నమయ్య, ఎంపిపి కేశవయ్య, పాలడుగు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థినికి మొదటి బహుమతి



మొదటి బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త

ఎపిఎస్ఎసిఎస్ వారు నిర్వహించిన క్విజ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థిని మొదటి బహుమతిని గెలుచుకుంది. ఏపిఎస్ఎసిఎస్ వారు అనంతపురంలోని డిఎంహెచ్ఓ ఆఫీస్‌లో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై క్విజ్ పోటీలను ఈ నెల 17న నిర్వహించారు. ఈ పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 16 డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనగా ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ విద్యార్థులే ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను వరుసగా సాయిప్రమిద ఎంపిసి థర్డ్ ఇయర్ 8వేలు, అనిల్‌కుమార్ ఎంపిఎస్ సెకండ్ ఇయర్ 5వేలు, లిమ్రా సలిత్ ఫైనల్ ఇయర్ 3వేలు రూపాయలను కైవసం చేసుకున్నారు. అనంతరం ఈనెల 21న విజయవాడలోని సోషల్ సర్వీస్ సెంటర్‌లో జరిగిన స్టేట్ లెవెల్‌పోటీల్లో ముగ్గురు మనజిల్లా నుంచి పాల్గొన్నారు. బిటిఎంసి ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎస్ లిమ్రా సలిత్ ఈ క్విజ్ పోటీల్లో స్టేట్ లెవెల్‌లో ప్రథమస్థానంలోనిలిచి రూ.10వేలునగదు బహుమతిని,ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డా.వై.కామేశ్వర ప్రసాద్, అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఏపి ఎస్ఏసిఎస్ మాట్లాడుతూ.. డిసెంబర్ 8న పాండిచ్చేరిలో జరిగే సౌత్ ఇండియా క్విజ్ పోటీల్లో ఉత్తమప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో జరగబోయే పోటీలో పాల్గొని మన రాష్ట్రానికి పేరు తేవాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రాజేంద్రప్రసాద్ పిఈపిఎఫ్ ఏఆర్ కోఆర్డినేటర్ డాక్టర్ సౌమ్య, డిప్యూటీ డైరెక్టర్ ఐసిఐసి శ్రీసాయికుమార్, డివిజనల్ అసిస్టెంట్ ఐఇసి వారు ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభాకర్‌రాజు, కార్యదర్శి డా.కె.నిర్మలమ్మ, ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతరులు సౌత్ ఇండియాలోనూ మొదటి బహుమతి అందుకుని మన రాష్ట్రానికి మన జిల్లాకు పేరు తేవాలని విద్యార్థినిని ఈ సందర్భంగా అభినందించారు.

# బాబా ఓ శాంతి దూత....లక్షలాది మంది ప్రాణదాత... అవతారపురుషుడు

మొదటి పేజి తరువాయి...ఈ సందర్భంగా వివరించారు. 5 డిలు అంటే డెడికేషన్(అంకితభావం), డివోషన్ (భక్తిభావం), డిసిప్లేన్(క్రమశిక్షణ), డిస్క్రిమినేషన్ (మంచిచెడుల తారతమ్యం), డిటర్మినేషన్ (సంకల్పం) వీటిని నేటి మోడి ప్రభుత్వంలో ఆచరణలో పెడుతూ దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నామన్నారు. బాబా సూక్తి అయిన లవ్‌ఆల్ సర్వ్‌ఆల్ మేరకు నేటి కేంద్ర ప్రభుత్వం సైతం సబ్‌కా సాథ్...సబ్‌కా వికాస్...సబ్‌కా విశ్వాస్ అన్న మోడి నినాదంతో ముందుకెళుతున్నదన్నారు. సత్యసాయి బాబా సేవా సంస్థలు చేపట్టిన వైద్యసేవలును దృష్టిలో పెట్టుకొని ఆ నాడు వైఎస్.రాజశేఖర్ రెడ్డి సైతం మందకృష్ణమాదిగా, తాను చేసిన డిమాండ్ మేరకు ఆరోగ్యశ్రీ పథకాన్నితీసుకువచ్చారన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అమరావతి, శ్రీశైలం, సింహాచలం, భద్రాద్రి రామాలయం తదితర దేవాలయాలలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో అన్ని మౌళిక సదుపాయాలను కల్పించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. 2025వ సంవత్సరంలో జరిగే శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు యేడాది పాటు జరిగే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపనున్నట్లు తెలియజేశారు. నరేంద్రమోడితో కలసి తాను పూర్తి స్థాయిలో శతజయంతి వేడుకల్లో నిమజ్ఞమౌతామన్నారు. బాబా నడియాడిన ప్రాంతాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులను కదిలించి వేడుకలకు సన్నద్ధం చేయాల్సిన ఆవశ్యకత ఉందని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందుకు అనుగుణంగా ఇప్పటి నుండే సన్నాహాలు చేయాలన్నారు. శతజయంతి ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించేందుకు ట్రస్ట్ సభ్యులు దశ, దిశ,నిర్దేశం చేస్తారని, భక్తులందరూ ట్రస్ట్ నిర్ణయాలకు తగ్గట్టు మసలుకొని, సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపడుతున్నటువంటి సేవా కార్యక్రమాలు అనిర్వచనీయమన్నారు.

# తాడిపత్రిలో పరస్పర దాడులు

**తాడిపత్రి, ప్రభాతవార్త :** పట్టణంలోని గాజులపాలెంలో బుధవారం నియోజకవర్గ తెదేపా బాధ్యులు జేసీ అస్మిత్‌రెడ్డి చేపట్టిన పర్యటన ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని రెండు, మూడు వార్డులో జేసీ అస్మిత్‌రెడ్డి బుధవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో తెదేపా తరపున భార్యను పోటీగా నిలిపి ఓడిపోయి తదనంతరం వైకాపాలో చేరిన హాజీగోరా ఇంటి వద్దకు రాగానే పరిస్థితి మారిపోయింది. తెదేపా తరపున పోటీ చేసి వైకాపాలో ఎందుకు చేరావంటూ జేసీ అస్మిత్‌రెడ్డి తనను ప్రశ్నించాడని, అది తన ఇష్టమని సమాధానం చెప్పడంతో తనపై రాళ్లతో దాడికి పాల్పడ్డారని బాధితుడు హాజీగోరా పేర్కొన్నాడు. ఎదురుదాడిలో భాగంగా వైకాపా కార్యకర్తలు, హాజీగోరా అనుచరులు కూడా రాళ్లు రువ్వారు. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారిపోయింది. ఈ సందర్భంలో జేసీ అస్మిత్‌రెడ్డి, కొందరు తెదేపా కార్యకర్తలు తెదేపా నాయకుడు అయూబ్ ఇంటిలోకి వెళ్లడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పెద్ద ఎత్తున తన అనుచరులతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గుంపులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. కొందరు కార్యకర్తలు పోలీసులపైకే ఎదురు తిరిగారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హాజీగోరాను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మైనారిటీ నాయకులు ఫయాజ్‌బాషాలు పరామర్శించారు. వీరిద్దరూ క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించడానికి అనంతపురానికి తరలించారు. ఉనికిని కోల్పోతున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, అతని కుమారుడు అస్మిత్‌రెడ్డిలు తమ ఉనికిని చాటుకోవడానికే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ముప్పై ఏళ్ల నుంచి తమ ఆగడాలకు అడ్డులేదని, ఇప్పుడు కూడా అలాగే సాగుతుందనుకుంటే అది వాళ్ల పొరపాటని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు.

# స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు అందుకున్న మంత్రి ఉషాశ్రీ చరణ్ దంపతులు



స్వామివారి ఆశీస్సులు పొందుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 23 ప్రభాతవార్త

స్వధర్మ వాహిని ప్రచారయాత్రలో భాగంగా బుధవారం విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి కళ్యాణదుర్గం పట్టణంలోని రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ స్వగృహంకు విచ్చేసిన సందర్భంగా స్వామివారి ఆశీస్సులు అందుకుని రాష్ట్ర ప్రజలందరూ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మంత్రి ఉషాశ్రీ చరణ్ కోరుకున్నట్లు తెలిసింది.

# సిపిఐ నేత కె.రామకృష్ణ సిఎం వైఎస్ జగన్‌కి లేఖ

## - ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై ఫిర్యాదు

అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డిపై వస్తున్న ఆరోపణపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సిఎం వైఎస్ జగన్‌కి ఒక లేఖ రాశారు. లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి....అనంతపురంజిల్లా రాప్తాడు మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో జాకీ పరిశ్రమకు స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఆ స్థలాన్ని నేను, మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్, అనంతపురం జిల్లా కార్యదర్శి సి.జాఫర్‌లతో కలిసి పరిశీలించారు. రాప్తాడులోజాకీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే సుమారు 6వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా మహిళలకు గార్మెంట్స్ తయారీ ద్వారా పని దొరుకుతుంది. జాకీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలంటే తనకు రూ.10కోట్లు ఇవ్వాలంటూ మీ పార్టీ ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేయడంతో అందుకు ఫ్యాక్టరీయాజమాన్యం నిరాకరించి, జాకీ పరిశ్రమను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలైన వెంటనే ఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్‌పై దాడులు చేయగా, పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవడం గమనార్హం. గతంలో ఇదే అనంతపురం జిల్లాలో ఉన్న కియా కార్ల ఫ్యాక్టరీ యాజమాన్యంపై హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ బెదిరింపులకు దిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి దుశ్చర్యలతో జాకీ పరిశ్రమ తరలిపోవడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన వెల్లువెత్తుతోంది. పారిశ్రామిక వేత్తలను ప్రజా ప్రతినిధులు బెదిరిస్తే పరిశ్రమలు ఎలా ఏర్పాటు అవుతాయి..? ఏపిలో ఈ విధంగా పారిశ్రామిక వేత్తలను బెదిరించడం దుర్మార్గం. కావున తక్షణమే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించండి. ముడుపుల కోసం వ్యాపార వేత్తలపై దౌర్జన్యాలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అరెస్టు చేయాలి. రాప్తాడులో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను..

# శివాలయంలో కార్తీక మాస చివరి రోజున మంత్రి ప్రత్యేక పూజలు



శివాలయంలో కార్తీక దీపాలతో పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

**కళ్యాణదుర్గం- ప్రభాతవార్త :** కార్తీకమాసం చివరి రోజున మంత్రి ఉషశ్రీచరణ్ తన క్యాంపు కార్యాలయానికి సమీపంలోనే ఉన్న గరుడాపురం శివాలయంలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు అ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారం అభివృద్ధిలో చూపించండి.. కక్ష సాధింపులో కాదు

## -అస్మిత్‌రెడ్డిపై వైసీపీ వర్గీయులు దాడి చేయడం అసాంఘీక చర్య.. - టీడీపీ నేత పిజెఆర్



మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో : ప్రజా శ్రేయస్సు కోసం ప్రజా సమస్యలపై వార్డులలో పర్యటిస్తున్న తాడి పత్రి టీడీపీ నియో జకవర్గ ఇన్‌చార్జ్ అస్మిత్‌రెడ్డిపై వైకాపా వర్గీయులు రాళ్లతో దాడి చేయడం అసాంఘీక చర్యగా టీడీపీ నేతల పెరుమాళ్ల జీవానందరెడ్డి భావించార. గుతకల్లు నియోజకవర్గం పిజెఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. అధికారం శాశ్వతం కాదని ఈ రోజు మనం బలవంతులమని మన బలాన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో కాకుండా కక్షలకు ఉపయోగించడం వల్ల చరిత్ర హీనులవుతాం అని ప్రజలు మనల్ని గుర్తించి ప్రభుత్వ బాధ్యతలు మనకు కట్టబెట్టినప్పుడు ప్రజల కోసం నపిచేయాలి. కక్షపూరితంగా సాధింపు చేయకూడదని ప్రజా సమస్యలపై ఎవరు ఎక్కడైనాపర్యటించ వచ్చన్నారు. మీరు నిజమైన అభివృద్ధి చేసి ఉంటే ఎందుకు ఎదబడుతున్నారన్నారు. అభివృద్ధి అంటే జెసి, జెసి అంటే అభివృద్ధి తాడిపత్రిలో జిల్లాలోరాష్ట్రంలో కూడా ఇది తెలుసన్నారు. మనం చేస్తున్న కార్యక్రమాలు భావితరాలకి ఆదర్శంగా ఉండాలి అంతేకానీ చరిత్ర హీనులుగా నిలిచిపోరాదన్నారు.

# సత్యసాయి జయంతికి ప్రధాని మోడి సందేశం



సత్యసాయి బాబా ఆశీస్సులు అందుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడి (ఫైల్‌ఫోటో)

పుట్టపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త : భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను అమితంగా ఆరాధించే దేశ ప్రధాని నరేంద్ర మోడి 97వ జయంతి సందర్భంగా తన సందేశాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఆయన లేఖలో సందేశం ఈ విధంగా ఉంది. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి సందర్భంగా సాయి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలను ఘనంగానిర్వహించినందుకు ట్రస్ట్‌కు అభినందనలు తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మానవాళికి శాంతి సందేశం అందజేసి, ప్రేమ, సేవ మార్గాన్ని అచరించి చూపారన్నారు. విశ్వమానవాళికి బాబా ఆశీస్సులు ఎళ్ళవేళలా ఉంటాయని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తనపై కూడా బాబా ఆశీస్సులు, దేశ ప్రజలకు సేవ చేసే భాగ్యం బాబా అనుగ్రహమే అని అన్నారు. ప్రధాని మోడి సందేశాన్ని ట్రస్ట్ సభ్యులు నాగానంద సభికులకు చదివి వినిపించారు.

# శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వార్షిక ఆదాయం రూ.200 కోట్లు...

## - ఈ యేడాది రూ.125 కోట్ల వ్యయం - అత్యధికంగా వైద్యసేవల కొరకు రూ.75 ఖర్చు

## - వార్షిక నివేదికను విడుదల చేసిన కేంద్ర మంత్రి, ట్రస్ట్ సభ్యులు



వార్షిక నివేదికను విడుదల చేస్తున్న కేంద్రమంత్రి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు



జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు మొక్కను పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఆర్‌జె.రత్నాకర్‌లు

పుట్టపర్తిటౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌కు అన్ని రూపాలలో యేడాదికి గాను రూ.200 కోట్లు వార్షిక ఆదాయం లభించినట్లు ట్రస్ట్ వర్గాలు వార్షిక నివేదికను భగవాన్ సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకొని సాయికుల్వంత్ సభా మండపం నందు విడుదల చేశారు. ప్రతియేటా ఆనవాయితీగా లాగే ఈ యేడు కూడా సత్యసాయి జయంతి సందర్భంగా బాబా మహాసమాధి వద్ద కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి కిషన్ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి, నాగనంద్, డాక్టర్ మోహన్, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తదితరులు వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ సంవత్సరం రూ.125 కోట్లను వివిధ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లు వార్షిక నివేదికలో పొందుపరిచారు. అత్యధికంగా 75 కోట్లు శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆసుపత్రులకు ఖర్చు చేయగా, అందులో అత్యాధునిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరాలను సత్యసాయి వైద్యశాలలకు అమర్చడం జరిగిందని, సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ మెడికల్ సైన్సెస్ ప్రశాంతి గ్రామ్, వైట్‌ఫీల్డ్ ఆసుపత్రులలో ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ యేడాదికిగాను 19 వేల శస్త్ర చికిత్సలు సత్యసాయి ఆసుపత్రుల ద్వారా జరిగాయన్నారు. విద్యకోసం రూ.25కోట్లు, నిర్వాహణ ఖర్చుల నిమిత్తం రూ.15 కోట్లు, మరో 10 కోట్లు ఇతర సేవా కార్యక్రమాల నిమిత్తం ఖర్చు చేశామన్నారు. అనంతరం సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండే మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ప్రతి రోజూ 10 లక్షల మందికి ఆకలి తీర్చే నిత్యన్నదాన పథకాన్ని వచ్చే బాబా శతజయంతి ఉత్సవాలలోపు పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా జీవకోటికి ప్రాణవాయువును ఇచ్చే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, అందుకు సత్యసాయి ట్రస్ట్ 10 కోట్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయిలోని సేవా సంస్థల ప్రతినిధులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌ల చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు.

# కల్లున్న కబోదులు చంద్రబాబు, రామకృష్ణ, సోమువీర్రాజు.. !

మొదటి పేజి తరువాయి....సిపిఐ రామకృష్ణా..? ఎక్కడికి పోయావు నువ్వు ఈ నియోజకవర్గ ప్రజలకు జీవిత కాలం సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే 1994లో నిన్ను అనంతపురం ఎమ్మెల్యేగా గెలిపించారు. ఆ తర్వాత నిన్ను నువ్వు అమ్మేసుకున్నావ్. పరిటాల కుటుంబానికి రాసిచ్చేశావు. నీ కమ్యునిజాన్ని పక్కన పెట్టేసి మరో ఇజానికి వెళ్లిపోయావు. నీ గురించి ఇక్కడ ఎవరూ మాట్లాడేవారు కూడా లేరు. నిన్ను మరిచిపోయారు. టిడిపికి మిత్ర పక్ష ఎమ్మెల్యేగా పని చేసిన నీవు గొప్పగా ఈ జిల్లాకు సాధించారని చెప్పుకునేందుకు ఏది లేదు. నీవు నాకు చెప్పే అర్హత లేదు. వయసు ఉండొచ్చు. ఒక గొప్ప రాజకీయ పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా ఉండవచ్చు. నీ గొప్పతనమేమీ లేకుండా, నీ కాంట్రిబ్యూషన్ జిల్లాకు ఏమీ లేకుండా నువ్వు ఏ విధంగా నన్ను విమర్శిస్తావ్ అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సిపిఐ రాష్ట్ర నేత రామకృష్ణపై ధ్వజమెత్తారు. జాకీ పరిశ్రమ తరిపోయిందని 2018 లోనే ఒక దినపత్రిక రాసినప్పుడు ఎందుకు ప్రశ్నించ లేదు. ఈరోజు ఒక పెయిడ్ ఆర్టిస్టులాగా నీ వెంట పదిమందిని వేసుకుని వచ్చి డ్రామా నడిపి పోతావా..? అని ఆయన ప్రశ్నించారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి డిపాజిట్లు కూడా రావ్దని 40 నెలలుగా నియోజకవర్గం వైపు చూడని పరిటాల కుటుంబం మాకు ధర్మవరం సీటు కావాలి, పెనుకొండ సీటు కావాలని పరారి మంత్రం పటిస్తున్నారన్నారు. చంద్రబాబు, ఆ సీటును ఇప్పటికే అమ్మేసుకున్నారు. కాబట్టి మీరు రాప్తాడులోనే పోరాడాలి. నేనూ ఉంటా.., సీపీఐ రామకృష్ణ ఉంటాడు. ఎల్లో మీడియా ఎలాగూ ఉన్నాయి. మీరు గట్టిగా పోరాటం చేయండి.. మేము వైకాపాపై బురదజల్లే కార్యక్రమాలు చేపడుతామని చంద్రబాబు పరిటాల కుటుంబానికి చెప్పి పంపారు. దీంతో పరిటాల సునీత ఈ మధ్య రైతుల గురించి మాట్లాడుతూ.. పాదయాత్రల పేరుతో తిరగడం ప్రారంభించింది అని ఎమ్మెల్యే ఆరోపించారు. వాస్తవానికి కమ్యునిస్టులు ఏదైనా మాట్లాడితే దానికి చిత్తశుద్ధి ఉంటుంది. మరి కొందరు కుహానా కమ్యునిస్టులు ఏనాడో అమ్ముడుపోయారు. వీరి గురించి అనంతపురం పట్టణంతో పాటు జిల్లా ప్రజలందరికీ తెలుసు. ఇలాంటి వీళ్లను పంపించి నా గురించి మాట్లాడించారు అని ఆయన విమర్శించారు.

**.సోము వీర్రాజుగారూ.. నేను అందరి వాడిని..!**

సోమువీర్రాజుగారూ.. నాజీవితకాలంలో సంపాదించిన ప్రతిరూపాయిని పేదలకు పంచినవాడిని. పేద రైతుల కోంస ఉచితంగా వేల బోర్లు వేశాను, వేస్తున్నాను. ఈ రోజు నేను ఇక్కడ కూర్చున్న ప్రాంతం కూడా పదివేల మంది మహిళా పాడి రైతులకు రూ.15 కోట్ల విలువ చేసే డెయిరీ నిర్మించి ఇస్తున్నదే. ఇక్కడే 7వేలమంది మహిళలకు ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నా. ఇతర ప్రాంతాల్లో వేలాది మందికి ఇళ్లు నిర్మిస్తున్నా.. ఇళ్ల నిర్మాణాలకు చిన్న కాంట్రాక్టర్ అయినా అడుగుకు కనీసం 1500 తీసుకుంటున్నారు. నేను800తోనే నిర్మిస్తున్నా, నియోజకవర్గప్రజలకు భరోసాగా ఉన్నా, ఎవరికి ఆరోగ్యం బాగలేదన్నా, ఎవరికి చదువు కోవడానికి ఇబ్బందిగాఉందని చెప్పినా, ఎవరు పేదరికంగా ఉన్నా, ఎవరికి అప్పుల బాధ ఉన్నా అందరికీ అండగా నిలబడుతున్నా, నా గురించి మాట్లాడే ముందు ఒకసారి ఆలోచన చేయండి ఎల్లో మీడియా పత్రిక రాసిందల్లానిజాలు అని మీరు భావిస్తే ప్రజలు మిమ్మల్ని తరిమికొడతారు అని ఎమ్మెల్యేప్రకాష్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు.

**ఫేజ్ ఇండస్ట్రీస్.. లూటీ ఇండస్ట్రీస్..! :** ఫేజ్ ఇండస్ట్రీస్ అనే సంస్థ రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తోంది. 2019లో జార్ఖండ్‌లో భూముల కోసం ప్రయత్నం చేసింది. ఇక్కడ జిఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకుంది. చతిస్‌ఘడ్‌కు వెళ్లి అక్కడ జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుని భూములకోసం ప్రయత్నం చేసింది. ఒరిస్సాలో ఇదే విధానమే, లూటీ విధానం గురించి మాట్లాడాల వేల మందికి ఉపాధి కల్పించే ఒక సంస్థ గురించి లూటీ చేస్తోందని మాట్లాడుతున్నానంటే వాస్తవం కాబట్టే మాట్లాడుతున్నా. జార్ఖండ్‌లో ఈ కంపెనీకి ఆఫీసు కూడా లేదు. రాంచి నగరంలో క్వాలిటీ అనే హోటల్‌లో గది తీసుకుని ఆ గది అడ్రెస్‌తో జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుంది. రాయ్‌పూర్ నగరంలోనూ సిమ్రాన్ అనే హోటల్‌లో దిగి ఆ గది చిరునామాతో జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుంది. ఒరిస్సా కటక్ నగరంలో గ్రాండ్ రెసిడెన్సి హోటల్ గది అడ్రస్‌తో జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకుంది. దీన్ని బట్టి చూస్తుంటే వేగంగా జిఎస్‌టి రిజిస్ట్రేషన్ చేసుకోవడం, దరఖాస్తు చేసుకోవడం ప్రభుత్వంతో మాట్లాడుకుని భూములు కేటాయించుకోవడం నీకింత.. నాకింత అని పంచేసుకోవడంపెట్టుబడులు పెడతామని అనేక రాష్ట్రాలకు వెళ్లి సంస్థఎక్కడపెట్టిందిలేదు. రికార్డులను పరిశీలిస్తే.. ఒరిస్సా, జార్ఖండ్, చత్తీస్‌ఘడ్‌లో వీరి జిఎస్‌టి నెంబర్లు రద్దయ్యాయి. అంతే అక్కడ వీరి వ్యాపారాలు లేవు అని ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి వెల్లడించారు.

**ఒరేయ్ కబోదుల్లారా.. అక్కడ పునాదిరాళ్లు కూడా పడలేదు ..! :** ఫేజ్ ఇండస్ట్రీస్ సంస్థ ఎప్పుడు చత్తీష్‌ఘడ్ పోయినా, జార్ఖండ్‌కు పోయినా, ఒరిస్సాకు పోయినా, తెలంగాణకు పోయినా ఎల్లో మీడియా పత్రికలు నాపై రుద్దుతాయి. మా పార్టీపై రుద్దుతాయి. ఒరేయ్ కల్లున్న కబోదుల్లారా అక్కడ పునాది రాళ్లు కూడా పడలేదు. 2018లోనే ఈ సంస్థ పరారైందని ఒక దిన పత్రిక రాస్తే ఆ రోజు ఎల్లో మీడియా, సోము వీర్రాజు, రామకృష్ణ ఎక్కడికి వెళ్లారు. చంద్రబాబు నీ కొడుకు ఆ రోజు పరిశ్రమల మంత్రిగా ఉన్నాడు కాదా.. అని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా ఫేజ్ ఇండస్ట్రీస్ అన్ని చోట్ల తాము వ్యాపారాలు చేయమని రిజిస్ట్రేషన్లు, జిఎస్‌టిలు రద్దు చేసుకున్నా.. రాప్తాడు అడ్రస్‌లో ఉన్న ఆ సంస్థ జిఎస్‌టి కొనసాగిస్తూనే ఉంది. ఆ రోజుల్లో వందల కోట్లు విలువైన భూములు కేవలం 3 కోట్లకు కంపెనీకి కేటాయించడంతో పరిటాల కుటుంబం ముడుపులు ఆశించారు. ఈ క్రమంలోనే కాంపౌండ్ నిర్మాణ పనులు అర్థంతరంగా ఆపేశారు. భూములు ఇచ్చింది మీరు.. లంచం అడిగింది మీరు.. ఎగ్గొట్టి పోయింది ఫేజ్ ఇండస్ట్రీస్ సంస్థ. మరి ఇందులోకి మేము ఎక్కడి నుంచి వచ్చాం అని ఆయన నిలదీశారు.

**లక్ష 50వేలచదరపు అడుగులు నిర్మించి ఇస్తా.. !**

నేను మాట ఇస్తున్నా.. తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విధంగా లక్ష 50వేల చదరపు అడుగుల ఫ్యాక్టరీని నిర్మించి ఇస్తా. ఫేజ్ ఇండస్ట్రీస్ సంస్థను రమ్మనిపిలవండి అని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చంద్రబాబు, రామకృష్ణ, సోము వీర్రాజుకి విజ్ఞప్తి చేశారు. పేజ్ వారికి కావాల్సిన ఫ్యాక్టరీని నిర్మించి ఇచ్చేందుకు నేనుసిద్ధంగా ఉన్నా, తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా నిర్మించి ఇస్తామని చెప్పిందో అదే విధంగా నేను నిర్మించి ఇస్తా.. లేదా మా ప్రభుత్వం నుంచైనా నిర్మించి ఇస్తాం వారు వస్తారా.. ? మీరు తీసుకురాగలరా.. ? అని ఆయన ఛాలెంజ్ చేశారు. వారికి లేఖ మేము కూడా రాస్తాం. అప్పఇకీ వారు రాకపోతే ఏమనుకోవాలి. వారు రాకపోయినా వేరే సంస్థలైనా తీసుకొస్తాం అని ఎమ్మెల్యే చెప్పారు.

**ఏ ఎమ్మెల్యే చేయని ప్రయత్నం చేశా..!**

గార్మెంట్ పరిశ్రమకోసం ప్లగస్‌ప్లేవిధానంలో తీసుకు రావాలని గతంలో ఏఎమ్మెల్యే చేయని ప్రయత్నం చేశా.. రాజస్థాన్ తిర్పూర్‌నుంచి టెక్స్‌టైల్‌ఎక్స్‌పర్ట్‌ను తీసుకొచ్చా.. ఢిల్లీకి వెళ్లి అక్కడి ఎక్స్‌పర్ట్‌లతో మాట్లాడాం. దాదాపు 20సంస్థల ప్రతినిధులతో మాట్లాడినట్లు తెలిపారు. రాప్తాడునియోజకవర్గంలో గతంలోఎక్కడ చూసినా కరువు కాటకాలే. ఈ రజు కరువు కాటకాలే లేవు. చెరువులనిండా నీళ్లు..పేరూరుడ్యాం పొంగి పొర్లుతోంది. గత 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం రాజ్యమేలుతున్న తరుణంలో కరువుతో వేలాది మంది రైతులు వలసలు వెళ్లారు. పేరూరు ఆయకట్టు గ్రామాలన్నింటికీ పిల్ల కాలవల డిస్ట్రిబ్యూటర్లకు నీళ్లిచ్చాం. అందుకే పరిటాల సునీత కళ్లల్లో కన్నీరు. పేరు డ్యాంకు ఎలా నీళ్లు తీసుకొచ్చింది. జిల్లాప్రజలకు తెలుసమ్మా.. 27వేల ఇళ్లను మంజూరు చేయించా. ఎన్నికలలోపు 20వేల ఇళ్ల నిర్మాణాలు చేస్తా.. 10వేల మంది పాడి మహిళా రైతులకు డెయిరీ నిర్మిస్తున్నా రైతులకు ఉచితంగా 6వేల బోర్లు వేస్తున్నాం. కేంద్రం నిధులతో బోర్లు వేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అపద్దాలు పలుకుతోంది. అమ్మా.. మీరు ఏదైనా చేసి ఉంటే చెప్పుకోండి.. మీరు దొంగ చెక్కులు ఇస్తే మేము డబ్బులు ఇచ్చాం. మీరు బలవంతంగా భూములు లాక్కుంటే మేము భరోసా ఇచ్చాం. మీరు ఇళ్లు కూల్చారు.. మేము ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. గతంలో నీ ప్రజాకంఠక వైఖరి, దోపిడి వల్ల నువ్వు నీ తమ్ముళ్లు సాగించిన దౌర్జన్యాల వల్ల అణిచివేతకు గురైన ప్రజలు తిరగబడినారు. మరూరు చెర్లోపల్లిలో నీ కొడుకు మీద తిరగబడినారు. నీ తమ్ముడి మీద గొందిరెడ్డిపల్లిఓ రాళ్లు రువ్వారు. తోపుదుర్తిలో నీ మీద చెప్పులు విసిరారు. నీ కొడుకు కాన్వాయ్ మీద రాళ్లు వేశారు. అలాంటి తిరుగుబాటు మళ్లీ రాకూడదు. అందుకే నువ్వు జనాల్లోకి వస్తుంటే నీకు రక్షణ కల్పించాం తల్లీ. రాప్తాడు నియోజకవర్గంలో మీరు గెలవాలంటే న్నైనా చంపాలి లేదంటే క్యారెక్టర్‌నైనా చంపాలి. అందులో భాగంగానే ఇప్పుడు నా క్యారెక్టర్‌ఙు దెబ్బతీయాలని చూస్తున్నారు అని ఆయన తీవ్రస్థాయిలో మండి పడ్డారు.